# అదృష్టం

రచన:- శ్రీరంగం శ్రీనివాసరావు

ఉదయం ఎనిమిదిగంటలయింది. సూర్యుడు పెరుగుతున్న నిరుద్యోగి కష్టాల్లా కొంచెంకొంచెంగా తీక్షణతని ఎక్కువచేస్తూ బంతిలా పైకి లేస్తున్నాడు. అంతకుముందే స్నానాదికాలుపూర్తి చేసుకొని బయట వరండాలోని కుర్చీలో కూర్చొని కాఫీతాగుతూ అప్పుడే వచ్చిన పేపరుతిరగేస్తున్నారు ఇంజనీరు వాసుదేవరావు గారు. ఆయనకి నలభై అయిదు సంవత్సరాలుండొచ్చు చూడగానే అతనిలోని మంచితనమంతా ఆయన మొహంలోనే ప్రతిబింబిస్తున్నట్లనిపిస్తుంది.

ఇంత 'లో అయ్యా' అన్న మాట వినిపించి తలెత్తి చూసేడు.

ఎదురుగా ప్యూను రంగయ్య నమ్రతగా నిల్చొనిఉన్నాడు.

"ఏరా? నిన్ను పిలవలేదే" అన్నాడాయన

"అది కాదయ్యా. ఇయ్యాల్టి పేపర్లో లాటరీతాలూకు నంబర్లొచ్చినాయంట"

అయితే

"నాకాడో టిక్కెట్టుండాది. ఓపాలి అది సూసి పెట్టారంటే" అంటూ ఆగిపోయాడు రంగయ్య

ఆమాటలకి నవ్వొచ్చింది వాసుదేవరావుకి.

"అదట్రా" ఏ ది ఇలాయియ్య. అన్నట్లు నిన్ను చూస్తే జ్ఞాపకం వచ్చింది. అర్జంటుగా వెళ్ళి ఒక బర్కిలీపాకెట్టు, రెండు వక్కపొడి పొట్లాలు పట్రా. అని పర్సుతీసి అతనిచేతికి రూపాయి నోటిచ్చి అతనిచ్చిన టిక్కెట్టు తీసుకున్నాడు.

మనసు కొంచెం ఆత్రుతగానే ఉన్నా తప్పక పోవడంవల్ల బయటకి కదిలాడు రంగయ్య.

గబగబ లాటరీ ఫలితాల కోసం పేపరు తిప్పి అవి కనపడగానే ఒకసారి హెడ్డింగుచూసి అరె యీ స్టేటు తాలూకు లాటరీ టిక్కెట్లు తనుకూడా కొన్నాడే. అయినా ఎంతో అదృష్టవంతులకి కాని యివి తనలాంటి వాడికి కాదు. ఇంతకీ ఆ టిక్కెట్టు ఎక్కడుందో కాస్త ఆగి వెతకాలి. అనుకుంటూ రంగయ్య టిక్కెట్టు నెంబరు చూసి ఫలితాల వేపు చూసాడు. అంతే వాసుదేవరావుకి హఠాత్తుగా షాక్ కొట్టినట్లనిపించింది. వెంటనే కొంచెం సర్దుకొని మళ్ళీచూసేడు. అబద్ధం కాదు నిజమే! కలకాదిది యదార్థమే! అదే నెంబరు. రంగయ్య టిక్కెట్టు మీదున్నదే. అక్కడ పేపర్లో మొదటిబహుమతికి ఎదురుగా ఉంది. ఏమిటిది? ఎలాసంభవం? అంటే— అంటే... లక్షరూపాయలు తన ప్యూను రంగయ్యవి. నిన్న

> చుక్కాని ఉగాది కథలపోటీలలో బహుమతి పొందిన మూడు కథలలోని ఇది మూడవ కథ-

కాదు ఇవాళ్ళపొద్దుటదాకాకడుపునిండా తిండిలేని రంగయ్య ఇప్పటినుంచీ లక్షాధికారి... ఇంతలోనే తన టిక్కెట్టుసంగతి జ్ఞాపకంవచ్చిన వాసుదేవరావు తనపర్సుతీసి చూసుకొన్నాడు. తన టిక్కెట్టుఅందులోనే ఉంది. దాన్నిబయటకు తీసిన వాసుదేవరావు తల్లో మెరుపులాంటి ఆలోచన చీల్చుకుంటూ వచ్చింది. అవును. రెండుటిక్కెట్లు ఒకేలాటరీవి. ఒకే లాగున్నాయి. అయితే నంబర్లు మాత్రమే తేడా. కాని ఆనంబర్లు ఎవరికీ అందులోనూ రంగయ్యలాంటివాడికి గుర్తుండవు. అందులోనూ ఈస్టేట్ లాటరీల్లో పేరూ, వూరూ ఏమీ ఉండవుకదా అందుకే తనముందున్నవి ఒకటి. కాదు రెండు కాదు లక్షరూపాయలు. ఛ ఛ ఏమిటిలా తనిలా ఆలోచిస్తున్నాడు. ఇంతకాలం నుంచి తనెంత నిజాయితీగా బతుకుతున్నాడు. ఎంతమంది కంట్రాక్టర్లు ఎన్నిరకాలుగా తనని లొంగ తీసుకోవాలని చూసినా తానుమాత్రం చలించక నిలబడలేదూ ... కానీ తనకి మాత్రం డబ్బు అవసరం లేదూ అందులో తనకి వచ్చేదంతా ఆరువందలు. అందులోనే తన మగపిల్లలిద్దర్నీ కాలేజీల్లోచదివించాలి. తన ఇద్దరు ఆడపిల్లలకి పెళ్ళిళ్ళు చెయ్యాలి. ఇవన్నీ జీతంతో సాధ్యపడేవి కావని తనకి తెలుసు. కాని తను లంచంమాత్రం తీసుకోలేదు. అయితే ఇది లంచంకాదే దీనివల్ల తన పేరుకిమాత్రం ఏమాత్రం నష్టంరాదు. అసలీ సంగతి తనకు

తప్పు మరెవరికీ తెలియదు. తెలియనియ్యడు కూడా. ఇంత వరకూ చెయ్యని మోసం ఇప్పుడా? అయినా ఇది ఒక చిన్న మార్పుతో లక్ష రూపాయలు! తప్పుడు ఇంక ఆలస్యం చేస్తే మళ్ళీ వాడొచ్చేస్తాడు. అనుకుంటూ తన టిక్కెట్టు బల్లమీద పడేసి రంగయ్య టిక్కెట్టు పర్సులో పెట్టుకొని దాన్ని తిరిగి జేబులో పెట్టుకొని గబగబ పేపరు చదువుకోవడం మొదలు పెట్టాడు వాసుదేవరావు.

"ఇదిగో అయ్యా సిగిరెట్లు" అంటూ బల్లమీద సిగరెట్టు పాకెట్, వక్కపొడి పొట్లాలు ఉంచి ఇంకా కదలకుండా అక్కడే నిలబడ్డాడు, రంగయ్య.

పాకెట్టులోంచి ఒక సిగరెట్ వెలిగించుకొని

"ఏం నిలబడ్డావు" అన్నాడు వాసుదేవరావు చాలా మామూలుగా

"అదే బాబూ! ఆ లాటరీ... అంటూ సణిగేడు రంగయ్య.

"ఓఅదా! మరిచేపోయాను. ఆం చూడూ నాకు టయిమయింది. భోజనం చేసి తొందరగా ఆఫీసుకి వెళ్ళాలి. తరువాత అమ్మగార్ని తీరిగ్గా చూడమను "అని అతనికి టిక్కెట్టు ఇచ్చి, ఇంట్లోకి తిరిగి" చూడూ! తొందరగా వడ్డించెయ్' ఆఫీసుకి వెళ్ళాల "అంటూనే లోపలికి వెళ్ళిపోయాడు వాసుదేవరావు. అతనిచ్చిన టిక్కెట్టు మడిచి జేబులో పెట్టుకొని పెరట్లోకి వెళ్ళాడు.

2

సాయంత్రం ఆఫీసు వేళ అయ్యేదాకా మనిసు మనసులో లేదు వాసుదేవరావుగారికి. అప్పటిదాకా ఈ సంగతి ఎవరితోనూ అనకుండా ఉగ్గ పట్టుకొని కూర్చున్న అతనికి దీన్ని బయట పెట్టడం ఒక సమస్యగా మారిపోయి ఏం చెయ్యాలో అర్థంకాక ఆఫీసు వదలగానే అలవాటు ప్రకారం క్లబ్బుకి దారి తీసాడు.

క్లబ్ నిండుగా టెన్నిస్ ఆడే వాళ్ళ కేకలతో పేకాటవాళ్ళ అరుపులతో కోలాహలంగా ఉంది. అయితే ఇవన్నీ లక్ష్య పెట్టకుండా తిన్నగా ఒక మూలచేరి డాక్టర్ కరుణాకరం ప్రక్క కుర్చీలో కూర్చుని సిగరెట్టు అంటించాడు వాసుదేవరావు. పేపరు చదువు కొంటున్న డాక్టరుని చూసి

"ఏమిటోయ్ డాక్టరూ! ఈ రోజు పేపరు తెగ చదవేస్తున్నావ్" అన్నాడు.

"అబ్బే ఏముంది. ప్రొద్దున్నే పేషంట్ల గొడవలో చూడడానికి తీరిక లేక యిప్పుడు చూస్తున్నానంతే" అన్నాడతను.

"ఏమిటి విశేషాలు."

"విశేషాలా? పేపర్లోనా? సరిపోయింది. ఉన్న నాలుగు పేజీల్లో రెండు పేజీలు ఎడ్వర్‌టయిజ్‌మెంట్లు. ఇవాళ మూడవ పేజీ అంతా ఆ స్టేట్ లాటరీ రిజల్ట్సు కింద పోలు వేశాడు. ఇంక న్యూస్‌కి మిగిలిందేముంది." అన్నాడు కరుణాకరం.

లాటరీ పేరు వినగానే ఒక్క క్షణం గాభరాపడినా వెంటనే తనకింతకన్నా మంచి అవకాశం ఇంక దొరదని గ్రహించి

"ఏ లాటరీ వోయ్" ప్రశ్నించాడు వాసుదేవరావు

ఏం నువ్వు కూడా లాటరీ టిక్కెట్టుకొంటున్నావా? అంటూనే లాటరీ పేరు చెప్పాడు డాక్టరు.

"అరే! అదా! అదయితే నా దగ్గర కూడా ఒక టిక్కెట్టుందా లనుకుంటాను. ఉండు, చూస్తాను అని జేబులో వెతుక్కొని పర్సు తీసి చాలా సహజమైన ఆత్రుతతో అందులోని టిక్కెట్టు తీసి అందించాడు. దాన్ని అందుకొని పేపరు చూసిన కరుణాకారం ఒక్కసారి త్రుళ్ళిపడ్డాడు. అది గమనించిన వాసుదేవరావు గమనించనట్లే చూస్తున్నాడు.

కానీ కరుణాకరం వెంటనే ఏమీ చెప్పకుండా పేపరుని వదిలేసి పది నిమిషాల పాటు టిక్కెట్టుని చాలా జాగ్రత్తగా పరిశీలించి చివరికి వెనక్కి జారగిలపడి చాలా గమ్మత్తుగా నవ్వేడు.

(సశేషం)

శుభవార్త

డాక్టర్లకు సాధ్యంగాక వదలివేయబడిన అన్ని వ్యాధులకు చికిత్స చేయబడును. లావుపాటివారు సన్నగను, బలహీనులను, బలవంతులుగను చేయబడును మధుమేహం, కుష్టు, బొల్లి, కేన్సర్ క్షయ, సంతానము లేని వారు కూడ

శ్రీయోగిగారి

చికిత్సవలన సంపూర్ణ ఫలమును బడయగలరు

కావలసినవారికి కాయకల్ప చికిత్స చేయబడును. ఈ చికిత్సవలన దేహములోనున్న వ్యాధులు తొలగిపోవుటయే గాక నూతన యౌవ్వనం కలుగును వివరములు కోరువారు పోష్టు ఖర్చులకు ఒక రూపాయి పంపవలెను.

అడ్రసు

శ్రీ యోగాశ్రమము
పి. ఒ, పెదవాల్తేరు,
విశాఖపట్నం.

# అదృష్టం

రచన:- శ్రీరంగం శ్రీనివాసరావు

చుక్కాని ఉగాది కథలపోటీలలో బహుమతి పొందిన మూడు కథలలోని ఇది మూడవ కథ-

[ గత సంచిక తరువాయి ]

"ఏంవిటోయ్ నవ్వుతున్నావ్?

"ఈ రకమయిన కోయిన్స్‌డెన్స్ నేనెక్కడా చూడలేదోయ్. నీ టికెట్ నంబరు ఫస్టుప్రయిజుకి ఎదురుగా కనపడగానే కొంచెం ఆశ్చర్యంకలిగినమాట వాస్తవమే. కానీ జాగ్రత్తగా చూడందే నీతో చెప్పడం ఇష్టలేక ఊరుకుని నీ టికెక్కట్టు చూస్తే తెలిసిందిది."అన్నాడు కరుణాకరం.

ఏమిటది ?

ఏమిటంటే నీ టిక్కట్టుపోయిన నెల లాటరీ తాలూకుది. అంటే దాని 'డ్రా' కిందటి నెలనానే అయిపోయింది. అప్పుడు దీనికేం రాకపోయినా ఇదే నంబరుకి యీసారి లాటరీలో ఫస్టు ప్రయిజు అంటే లక్ష రూపాయలు వచ్చాయి. అయితే పాపం టిక్కట్టు మాత్రం యివేకాదు. అదెవడో అదృష్టవంతుడి దగ్గరుండి ఉంటుంది. అంటే నీ అదృష్టపురైలు ఒక 'డ్రా' కాలం లేటన్నమాట! అంటూముగించాడు కరుణాకరం. అది వినగానే ఒక్క నిముషంపాటు అతనివేపే పిచ్చి. వాడిలా చూసి "ఏవీ చూడనీ" అంటూ జీవంలేని నవ్వుతో పేపరు, టికెక్కట్టు అందుకొని పరిశీలించిన వాసుదేవరావుకి అవి అక్షరాలా నిజమని తెలియడానికి ఎక్కువ క్షణాలు పట్టలేదు.

"అవును తను ప్రొద్దున్నే ఆ తొందరలో పడిపోయి టికెక్కట్టు నెంబరు వొకటవ్వగానే లాటరీ అదే స్టేట్ దనే చూశాడుకాని అసలీ తేదీ చూడాలన్నది లక్ష రూపాయల మీద ఆశలో తనకి తెలీలేదు. అంటే తన అదృష్టం బావులేదన్నమాట. అయినా అది తన అదృష్టంకాదుగా! ఇంకొకరిదాన్ని తనదిగా చేసుకోవాలని ప్రయత్నం చేశాడు. కాదు మోసం చేసేడు. కాని చివరకి న్యాయమే గెలిచింది. అది తనకి దక్కలేదు. పోన్లే కనీసం మోసం చేసి ఆర్జించేడన్న బాధ మనసు లోంచి పోయింది అనుకొని తేలిక పడ్డ మనసుతో ఇంటిత్రోవ పట్టాడు వాసుదేవరావు.

3

ఇల్లు చేరగానే "ఏంవండోయ్? ఇది విన్నారా?" అన్న ఇల్లాలి మాటలకి అదేమిటో తెలీక "ఏమిటది?" అని ప్రశ్నించాడు.

"మన రంగయ్య లేడూ. వాడికి ఇవాళ పడ్డ లాటరీలో పదివేలు బహుమతి వచ్చింది. ఇందాక నేనే పేపరు చూసేను; ఇంతకీ అదృష్టవంతుడు." అని తమకటువంటి అదృష్టంపట్టనందుకు నిట్టూరుస్తూ అన్న భార్యవేపు నిశ్చేష్టుడై చూస్తూ ఉండిపోయాడు వాసుదేవరావు. ★

ఆగండి !

బలం ఉపయోగించి లాభంలేదు, మీ పెన్ను మంచిగా వ్రాయాలంటే దానిలో మంచి సిరా పోయాలి, మీ పెన్నులో స్పెషల్ రాము ఇంక్ నే పోయండి. అప్పుడు మీ పెన్ను ఎంత మెత్తగా వ్రాస్తుందో చూడండి. విద్యార్థుల ఎన్నికైన, ఏకైక ఇంక్ నేడే కొనండి, వాడి చూడండి.

రాము ఇంక్

H. O. Suryapet Tq.

RATNAMS' N-OIL

(పైపూతలకు మాత్రమే)

అంగనరముల బనహీనత చెంది చిన్నదైనచో తిరిగి యథాప్రకారము అయి పూర్తి సౌఖ్యమనుభవించుటకు 50 సం॥ ప్రఖ్యాతిగల స్పెషలురకము అర్జంటు గుణమునకు రు॥ 25 లు, చిన్నసీసా రూ 10-లుటపాఖర్చులు. రూ. 2-లు పైకం పంపాలి.

డా॥ రత్నం సన్స (Estd 1904)

మలకపేట బిల్డింగ్సు, అజంపూరా మార్కెట్ వద్ద, హైదరాబాద్-3 (ఆంధ్రప్రదేశ్)